www.suryaa.com

నేటి దినపత్రిక సూర్య చిత్ర

www.suryaa.com

శుక్రవారం 3 మే 2024



# దర్శకులు వర్సెస్ నిర్మాతలు



సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 3 మే 2024

# దర్శకులు వర్సెస్ నిర్మాతలు

**దర్శకుల ప్లానింగ్ లేని ఆలోచనలతో నిర్మాతలు నిలువునా మునిగిపోతున్నా మనే ఆలోచనకు వస్తున్నారు. ఏం తీస్తున్నారో, ఎంత మేరకు తీస్తున్నారో, ఎంత ఖర్చు చేస్తున్నారో కూడా కనీసం క్లారిటీ లేకుండా.. ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెట్టిస్తూ ప్రొడ్యూసర్స్ను అడ్రస్ లేకుండా చేస్తున్నట్లుగా మారిపోయింది పరిస్థితి. తాజాగా ఇద్దరు స్టార్ డైరెక్టర్, ప్రొడ్యూషర్ మధ్య ఇదే వివాదం జరిగినట్లుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్. ఈ మధ్య కాలంలో చిత్ర పరిశ్రమను గమనిస్తే.. కనీసం ఓపెనింగ్స్ రాని భారీ సినిమాలు చాలానే ఉన్నాయి.**

కోట్లకు పెరుగుతున్న ఖర్చులు, రెమ్యూనరేషన్లు భారంగా భావిస్తున్న నిర్మాతలు

ధరలు పెంచుతున్న సంగీత దర్శకులు

సొంతంగా సినిమాలు చేసేందుకు సిద్ధమవుతున్న దర్శకులు

**తెలుగు ఇండస్ట్రీలు నిర్మాతలకు, దర్శకులకు మధ్య విభేదాలు వస్తున్నాయి. రెమ్యూనరేషన్లు పెంచడం, ఒకరి ధర చూసి మరొకరు పెంచుకుంటూ పోతుండటమే కాకుండా..**

వాటి బాధ్యత తీసుకునేదెవరు..? నిర్మాతల నష్టాలకు సమాధానమిచ్చేదెవరు..? ఫ్లాపులు ఎవరైనా తీస్తారు.. అదేం పెద్ద క్రైమ్ కాదు. ప్రతీ దర్శకుడి నుంచి అలాంటి సినిమాలు వస్తుంటాయి. కానీ, తలాతోక లేకుండా సినిమాలు తీస్తూ నిర్మాతలతో కోట్లు ఖర్చు చేయించడం మాత్రం ముమ్మాటికీ తప్పే అని అంటున్నారు. హీరో కథ విన్న తర్వాతే ఓకే అంటారేమో గానీ దానికి అయ్యే ఖర్చును డిసైడ్ చేయాల్సింది దర్శకుడే కదా..! ఆ ప్లానింగ్ దర్శకుల్లో మిస్ అవుతుందని భావిస్తున్నారు. ఇటీవల తెలుగులో అలాంటి సినిమాలు చాలానే వచ్చాయి. ముఖ్యంగా అక్కినేని బ్రదర్స్ నుంచి వచ్చిన ఏజెంట్, కస్టడీ సినిమాలకు ఖర్చు భారీగా అయింది. ఇటు సురేందర్ రెడ్డి.. అటు వెంకట్ ప్రభు ఇద్దరూ హీరోల మార్కెట్కు మించి ఖర్చు చేయించారు కానీ రిజల్ట్ మాత్రం దారుణం. అంతేకాకుండా గుణశేఖర్ మరోసారి శాకుంతలంతో నిరాశ పరిచారు.. దీనికి 50 కోట్ల నష్టాలొచ్చాయి. ఇదే వరుసలో ప్రవీణ్ సత్తారు తెరకెక్కించిన గాంఢీవదారి అర్జున అయితే వచ్చిన సంగతి కూడా తెలియదు ప్రేక్షకులకు. వరుణ్ తేజ్ కెరీర్లో హైయ్యస్ట్ బడ్జెట్తో వచ్చిన



గాంఢీవదారి.. బిగ్గెస్ట్ డిజాస్టర్గా నిలిచింది. భోళా శంకర్ ఇదే లిస్ట్ లోకి వస్తుంది. చిరంజీవి లాంటి హీరోను పెట్టుకుని ఇష్టమొచ్చినట్లు తీసారు మెహర్ రమేష్.



## అంతా డిమాండ్ మీదే..!

ఒకప్పుడు సినిమా ఇండస్ట్రీలో రెమ్యూనరేషన్ డిమాండ్స్ చేసేది కేవలం హీరోలే. స్టార్ హీరోలు బడాబడా హీరోలు ఫామ్ ఉన్న హీరోలు మాత్రమే తమకు మార్కెట్ పరంగా ఒక రేట్లు ఫిక్స్ చేసుకొని అంత రెమ్యూనరేషన్ ఇవ్వాలి అంటూ డిమాండ్ చేసేవాళ్ళు. రాను రాను ఆ పద్ధతి మారిపోయింది. ఇప్పుడు కేవలం స్టార్ హీరోలు పాన్ ఇండియా హీరోలు మాత్రమే కాదు ..హీరోయిన్స్, పాన్ ఇండియా బ్యూటీస్, చైల్డ్ ఆర్టిస్ట్ ఇండస్ట్రీలో చిన్నచితకా పాత్రలు చేసుకునే క్యారెక్టర్ ఆర్టిస్ట్ లు కూడా మా పాత్రకి ఇంత రెమ్యూనరేషన్ ఇస్తేనే ఓకే చేస్తాం అన్న స్థాయికి వచ్చేసారు. చాలామంది సినిమా ఇండస్ట్రీలో రెమ్యూనరేషన్ డిమాండ్ చేస్తూ ఉండడం గమనార్హం. అయితే ఈ మధ్యకాలంలో పలువురు స్టార్ట్ డైరెక్టర్స్ కూడా 100 కోట్ల రెమ్యూనిరేషన్ డిమాండ్ చేస్తున్నారు అన్న వార్తలు పెరిగిపోతున్నాయి. బడాబడా డైరెక్టర్స్‌గా పాపులారిటీ సంపాదించుకున్న దర్శకులు ఒక్కొక్క సినిమాకి 70 లేదా -80 లేదా -90 కోట్లు రెమ్యూనరేషన్ అడుగుతున్నారట. అందుకే భారీ బడ్జెట్ సినిమాలు ఎక్కువగా వచ్చేస్తున్నాయి. తాజాగా ఓ టాక్ వైరల్గా మారింది. స్టార్ డైరెక్టర్గా పాపులారిటీ సంపాదించుకున్న దర్శకుడు 50 కోట్లు చేతిలో పెడితే కానీ సినిమాకి ఓకే చెయ్యను అంటూ మొండిగా కూర్చుంన్నాడు. మంచి పేరు పబ్లిసిటీ పాపులారిటీ ఉన్న ఈ దర్శకుడు అసలు డబ్బు మనిషే కాదు ..డబ్బుకు విలువ ఇవ్వడు.. కానీ ఈ మధ్యకాలంలో ఆయన ఈ విధంగా మారిపోయాడు అనేది ఇండస్ట్రీలో టాక్. పులిని చూసి నక్క వాత పెట్టుకుంది అన్న రేంజ్ లో బడా డైరెక్టర్స్ ను చూసి ఈ డైరెక్టర్ ఇలా చేస్తున్నాడనే అంటున్నారు. దీంతో, నిర్మాతలు కూడా సదరు దర్శకుడి బిహేవియర్ పై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఒక దశలో బాయ్ కాట్ చేయాలి అంటూ నిర్మాత మండలి నిర్ణయం కూడా తీసుకోబోతుందట.

నిజానికి, సౌత్ నుండి పాన్ ఇండియా హీరోలుగా ప్రభాస్, యశ్, ఎన్టీఆర్, రామ్ చరణ్ ఇప్పటికే వెయ్యి కోట్ల వసూళ్ల క్లబ్ లో చేరగా బాలీవుడ్ నుండి అమిర్ ఖాన్ ఒక్కడే సింగిల్ పీస్ గా బాలీవుడ్ హీరో అమీర్ కనిపిస్తున్నాడు. నెక్స్ట మహేష్ లాంటి హీరోలు ఈ క్లబ్ లో చేరేందుకు సన్నాహాలు కూడా మొదలయ్యాయి. వెయ్యి కోట్ల వసూళ్లను రాబట్టే హీరోలంటే ఈ హీరోల పారితోషకం కూడా భారీగానే ఉంటుందని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. ఇక హీరోలను వెయ్యి క్లబ్ లో పడేసిన దర్శకులు కూడా ఆ హీరోలకు ఏ మాత్రం తగ్గేదే లే అంటున్నారు. రూటు మార్చి రేట్ పెంచి కాస్ట్లీ కెప్టెన్ ఆఫ్ ది షిప్ అనిపించుకుంటున్నారు. అవును సౌత్ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో నిలబెడుతున్న ది గ్రేట్ డైరెక్టర్స్ తీసుకునే పారితోషకం హాట్ టాపిక్ గా మారుతోంది.

ఇదే సమయంలో మేకింగ్ విషయంలో ట్రెండ్ సృష్టిస్తున్నారు. ఖరీదైన కంటెంట్ తో ఫిదా చేస్తున్నారు. ప్రేక్షకులని సీట్ ఎడ్జ్ లో కూర్చోబెట్టి విజిల్స్ వేయిస్తున్నారు. కనివినీ ఎరుగని రికార్డులకు సౌత్ డైరెక్టర్స్ కొందరు కేరాఫ్ అడ్రాస్ అవుతున్నారు. అంతేనా భారీ బ్లాక్ బస్టర్ కొట్టాక.. అదే రేంజ్ లో హై రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తున్నారు. వసూళ్లలో వాటాలు అడుగుతున్నారు. వాళ్లు అడగకపోయినా మాతో సినిమా చేయండంటూ నిర్మాతలే కొత్త కొత్త ఆఫర్స్ ప్రకటించేస్తున్నారు.

ఇటీవలే రూ. 50 కోట్ల నిచ్చెనను ఎక్కేశాడు ప్రశాంత్ నీల్. ఓ కన్నడ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో ప్రొజెక్ట్ చేయడమే కాదు.. 1000 కోట్లను క్రాస్ చేసి పరుగులు పెట్టించడంలో ప్రశాంత్ నీల్ దే మేజర్ రోల్. కేజీఎఫ్ ఫ్రాంచైజ్ మెగా సక్సెస్ తో నేషన్ వైడ్ రికగ్నైజ్ సాధించిన నీల్.. ప్రభాస్ హీరోగా సలార్ తెరకెక్కించాడు. ఈ సినిమాను కూడా కేజీఎఫ్ ప్రొడక్షన్ హౌజ్ హోంబలే ఫిల్మ్స్ నిర్మించింది. అయితే ఈ మూవీకి దాదావు 25 కోట్లు ప్రశాంత్ నీల్ కు ముట్టు జెప్పారు నిర్మాతలు. అంతే కాదు లాభాల్లో వాటాను కూడా షేర్ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు.

మిగతా 3వ పేజీలో...


2వ పేజీ తరువాయి...

## కోట్లు దాటేశారు

సలార్ తర్వాత టాలీవుడ్ నిర్మాతలతో ఒప్పుకున్న రెండు సినిమాలకు మాత్రం ప్రశాంత్ నీల్ రెమ్యునరేషన్ డబుల్ చేసినట్టు తెలుస్తోంది. ఇక మీదట 50 కోట్ల మీటర్ కే ఎస్ చెప్తానంటున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ తెరకెక్కించబోయే సినిమాకు 50 కోట్ల అగ్రిమెంట్ చేసుకున్నట్టు టాక్. ఈమధ్యే దానికి సంబంధించిన అడ్వాన్స్ ప్రశాంత్ నీల్ అందుకున్నాడు. తారక్ సినిమా తర్వాత డివివి దానయ్య బ్యానర్ లో చేసే సినిమాకు ఇదే రేంజ్ లో వసూలు చేస్తున్నాడు. ఈ సినిమాలో హీరోగా చరణ్ నటించే ఛాన్స్ ఉంది. నిజానికి, ప్రశాంత్ నీల్ కన్నా ముందే దర్శకధీర రాజమౌళి రెమ్యునరేషన్ తో చుక్కలు చూపించాడు. తాను తీసే ప్రతి సినిమా పర్ఫెక్ట్ గా రావడానికి లాంగ్ టైమ్ తీసుకుని కష్టపడటం జక్కన్నకు అలవాటు. ఆ కష్టానికి తగినట్లే.. రెమ్యునరేషన్ కూడా భారీగానే తీసుకుంటాడు రాజమౌళి. ఆర్ఆర్ఆర్ కోసం డీవీవీ ఎంటర్ టైన్ మెంట్స్ దాదావు 80 కోట్లకు పైగానే రాజమౌళికి పారితోషికం అందించిందని సమాచారం. ఇండియాలో ఈ రేంజ్ లో రెమ్యూనరేషన్ తీసుకుంటున్న ఏకైక డైరెక్టర్ రాజమౌళి. మరోవైపు ఆర్ఆర్ఆర్ లాభాల్లో 30 శాతం వాటా కూడా అడిగినట్లు ఆమధ్య మాటలు వినిపించాయి. అయితే పెట్టిన పెట్టుబడికి తగినంత.. ముఖ్యంగా జక్కన్న ఎక్స్పెక్ట్ చేసినట్టు ట్రిపుల్ ఆర్ 2వేల మార్క్ చేరుకోలేదు కాబట్టి ఈ డైరెక్టర్ కాస్త తగ్గే ఛాన్స్ ఉంది. ఇక, పుష్ప పార్ట్ 1 వరకు 20 నుంచి 25 కోట్ల వరకు పారితోషికం తీసుకున్న సుకుమార్.. పుష్ప2 తో తగ్గేదేలే అంటున్నాడు. అవును పుష్ప పార్ట్ 2ను అంతకు మించి అన్నట్టు చూపించాలనుకున్నాడు. దానికి తగ్గట్టే 50 కోట్ల రెమ్యునరేషన్ డిమాండ్ చేసి, తీసుకున్నట్లు కూడా తెలుస్తుంది. పుష్ప ది రైజ్ తో ఊహించని సక్సెస్ ఇచ్చిన సుక్కూకు అడిగినంత ఇచ్చేయడానికి మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు కూడా రెడీ అయ్యారు. భారీ బడ్జెట్, హై ఎండ్ టెక్నికల్ వ్యాల్యూస్ తో సినిమాలు చేసే రిచ్ దర్శకుడిగా పేరుది శంకర్ కి. గతంలోనే హైయ్యెస్ట్ రెమ్యునరేషన్ తీసుకుంటాడనే పేరుంది ఈయనకి. ఇప్పుడు ఫ్లాప్స్ ఎదురొచ్చినా సరే.. రామ్ చరణ్ తో తీస్తోన్నసినిమాకు భారీగానే అందుకుంటున్నాడు. దాదావు 40 కోట్ల రూపాయలను శంకర్ కు దిల్ రాజు ముట్ట జెవ్పుతున్నట్టు ఫిల్మ్ నగర్ సమాచారం.

## మాట్లాడుతుంది సక్సెస్సే

సినిమా ఇండస్ట్రీలో సక్సెసే మాట్లాడుతుంది. ఒక డైరెక్టర్ కి వరసగా రెండు సక్సెస్ లు వచ్చాయంటే రేంజ్ మారిపోతుంది. అదే ఫ్లాప్ ఫేస్ చేస్తే.. పలకరించే దిక్కు కూడా ఉండదు. అప్పటి వరకూ ఎన్ని వందల కోట్ల కలెక్షన్లు రాబట్టినా, ఎంత మంది హీరోలకు కెరీర్ హిట్స్ ఇచ్చినా.. అవన్నీ పట్టించుకోకుండా డైరెక్టర్లనే బలిపశువుల్ని చేస్తోంది ఇండస్ట్రీ. సినిమా హిట్ అయితే హీరో వల్ల హిట్ అయ్యిందంటారు. అదే కాస్త అటూ ఇటైతే ఫ్లాప్ భారం మొత్తం డైరెక్టర్ నెత్తిన వేస్తున్నారు. సక్సెస్ లు ఇచ్చినన్నాళ్లూ ఆహా ఓహో అన్న జనాలు ఒక్క ఫ్లాప్ పడిందంటే అంతా మీవల్లే అంటూ డైరెక్టర్లని నిందిస్తున్నారు. ఇన్నేళ్ల సక్సెస్ ని, ఇన్నాళ్ల లెగసీని పట్టించుకోకుండా కనికరం లేకుండా డైరెక్టర్లనే ఫ్లాప్ లకు బాధ్యుల్నిచేస్తున్నారు. కొరటాల శివ అన్ స్టాపబుల్ హిట్స్ తో ఆడియన్స్ ని ఎంటర్ టైన్ చేశారు. 2013లో కెరీర్ స్టార్ట్ చేసిన తర్వాత షార్ట్ స్పాన్ లోనే ఎంతో మంది హీరోలకు కెరీర్ బిగ్గెస్ట్ సక్సెస్ లు ఇచ్చి స్టార్ హీరోల్ని చేశారు.



మిర్చి ముందు వరకూ జస్ట్ హీరోగా ఉన్న ప్రభాస్ ని కమర్షియల్ స్టార్ హీరోని చేసింది కొరటాల. ఇక ఆ తర్వాత ఎన్టీఆర్ తో జనతా గ్యారేజ్, మహేష్ తో శ్రీమంతుడు, భరత్ అను నేను లాంటి సినిమాలతో ఇండస్ట్రీ హిట్స్ ఇవ్వడమే కాదు హీరోల కెరీర్ కి మైలేజ్ ఇచ్చి టాప్ డైరెక్టర్ అయ్యారు. కొరటాల శివ ఇన్నేళ్ల కెరీర్ లో చేసింది 5 సినిమాలే. కానీ ప్రతి సినిమా హీరో కెరీర్ లో ది బెస్ట్ సక్సెస్ ఇచ్చిన సినిమాలే. చిరంజీవి, చరణ్ కాంబినేషన్లో కొరటాల డైరెక్ట్ చేసి.. 200కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఆచార్య మూవీ అనుకున్నంత రెస్పాన్స్ సంపాదించుకోలేకపోయింది. ఓన్లీ హీరోల ఎలివేషన్ మీద తప్పించి కథ మీద శ్రద్ధ పెట్టలేదని, అసలు దీన్ని సినిమా అంటారా..? అసలు కొరటాల డైరెక్షన్లే సినిమా దొబ్బింది అంటూ ఆడిపోసుకుంటున్నారు.

## గొడవలతో విడిపోతున్నారు

ఒకప్పుడు లవర్ బాయ్‌గా పేరుతెచ్చుకున్న తరుణ్, ఇప్పుడు హిట్ సినిమాలు లేకుండా కష్టాలు పడుతున్నాడు. ఇటీవలే పబ్బు నెలకొల్పి సినిమాలు లేనప్పుడు ఆ వ్యాపారాన్ని కూడా చూసుకుంటున్నాడు. తాజాగా సుప్రీం ఆడియో కంపెనీ అధినేత రాజు హిర్యాణి తరుణ్తో ఓ కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. ప్రారంభంలోనే ఈ చిత్రానికి ఆదిత్య దర్శకుడు. ఆదిత్య ఉన్నట్టుండి ఆత్మహత్యకు పాల్పడటంతో.. కాస్త గ్యాప్ ఇచ్చి వి.ఎన్. ఆదిత్యను ఎంపికచేశారు. కొద్దిరోజులు బ్యాంకాక్లో షూటింగ్ జరిపారు. అక్కడ దర్శకుడికి, నిర్మాతలకు మధ్య గొడవ జరగడంతో ఫైన్ కట్టి వెనుదిరిగి వచ్చారు.




నిర్మాత, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలిద్దరూ అక్కడి డ్యాన్సర్లతో ఎంజాయ్ చేయడం, షూటింగ్కు అంతరాయం కలగడంతో దర్శకుడు అవాక్కయ్యాడు. దాంతో దర్శకత్వం సరిగ్గా చేయడం లేదని ఆయనచేత నిర్మాతల మండలికి స్వచ్ఛంధంగా తప్పుకుంటున్నట్లు లెటర్ రాయించారు. తర్వాత ఇదే చిత్రానికి కన్మణిని మూడో దర్శకుడిగా పెట్టుకున్నారు. మొత్తానికి ముగ్గురు దర్శకులు కలిస్తేగాని తరుణ్ సినిమా ఇంకా పూర్తికావడం లేదు.

## కొత్తేమీ కాదు కదా..?

నటీనటులు, నిర్మాతల మధ్య గొడవలు కొత్తేమీ కాదు. ఇది ఇప్పుడు ఉంది, గతంలో కూడా ఉంది. ఆ రోజుల్లో తెలుగు సినిమాకి సంబంధించిన ఏ సమస్య వచ్చినా పరిష్కరించేవారు నిర్మాత–, నటుడు దివంగత దాసరి నారాయణరావు. రెండు పార్టీలు చివరికి సామరస్యంగా ఒక పరిష్కారానికి వస్తాయి. కానీ ఇప్పుడు, తమ ప్రొడక్షన్ హౌస్ ప్రతిష్టను పణంగా పెట్టి ఇలాంటి వెర్రి గొడవలు పబ్లిక్ డొమైన్లకు వ్యాపించాయి. మరియు చిత్ర పరిశ్రమలో అసోసియేషన్ సంస్థలు పేరు కోసం అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి. సూపర్ స్టార్ దివంగత నటుడు కృష్ణ, రజనీకాంత్ లాంటి అలనాటి స్టార్లు కూడా ఇలాంటి చేదు పరిస్థితులను ఎదుర్కొన్నారు. నటులు మరియు పెట్టుబడిదారులు (నిర్మాతలు) ఒకరినొకరు రక్షించుకుంటారు. ఒక నిర్మాత నష్టపోతే, నటుడు అతనికి సినిమా చేస్తానని హామీ ఇచ్చాడు మరియు అవసరమైతే తన రెమ్యునరేషన్ వదులుకుంటాడు. నిర్మాతలను రక్షించేందుకు దివంగత నటుడు కృష్ణ ఉదారంగా ముందుకు వస్తారనే టాక్ఉంది. 1965లో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత తన సినిమాలను



తానే స్వయంగా నిర్మించుకునే పరిస్థితి వచ్చింది. అతని నలభై శాతం సినిమాలు ఆయనే నిర్మించారు. కాబట్టి, అతను నిర్మాత యొక్క బాధను తెలుసు మరియు ఎవరినీ నిరాశపరచలేదు. రజనీకాంత్ కూడా 1975లో సినిమాల్లోకి వచ్చిన తర్వాత నిర్మాతగా మారారు. నరసింహ (2001) మరియు బాబా (2002) వంటి సినిమాలు స్వయంగా నిర్మించారు. విజయ్ దేవరకొండ నిర్మాత అయినప్పటికీ టెక్నికల్ గా గ్రిప్ దొరకలేదు. స్టార్స్తో పోలిస్తే, సినిమా రెమ్యునరేషన్ని వదులుకునేంత ఆర్థికంగా అతను వెనుకబడ్డాడు. ఇలా సౌత్లో ఇతర సూపర్స్టార్లు ఉన్నారు. మమ్ముట్టి మరియు మోహన్లాల్ వంటి సౌత్ సూపర్ స్టార్లు తమ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బాంబులు పడినప్పుడు డబ్బును కోల్పోయిన కొంతమంది నిర్మాతలకు సహాయం చేసినట్లు బయటకు వచ్చింది. అయితే, వీరంతా ఈ విషయాన్ని ఎక్కడా వెల్లడించలేదు. 2017లో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన విమానం చిత్రాన్ని నిర్మించిన నిర్మాత లిస్టిన్ స్టీఫెన్, అది థియేటర్లలో పెద్దగా ఆడకపోవడంతో భారీ నష్టాన్ని చవిచూశారు. ఓ ఇంటర్వ్యూలో లిస్టిన్ మాట్లాడుతూ.. తాను పృథ్వీరాజ్ని సంప్రదించానని, తన తదుపరి సినిమాలో నటించాలా అని అడిగానని చెప్పాడు. ఆ తర్వాత, 2019లో బ్రదర్స్ డే చేశారు. తర్వాత వీరిద్దరూ కలిసి మరిన్ని సినిమాలు చేశారు. జన గణ మన (2022) మరియు డ్రైవింగ్ లైసెన్స్ (2019) సినిమాలను నిర్మించడంలో కలిసి పని చేశారు.

## ధర పెంచుతున్న సంగీత దర్శకులు.. అలుగుతున్న నిర్మాతలు

ఇండస్ట్రీలో అందరి రెమ్యునరేషన్ల గురించి లీక్ అవుతూనే ఉంటాయి. కానీ, ఎప్పుడూ మ్యూజిక్ డైరెక్టర్ల రెమ్యునరేషన్ గురించి మాత్రం చర్చకు రాలేదు. అయితే, ఇప్పుడు వాళ్లు కోట్ చేసే రెమ్యునరేషన్ గురించి చర్చ జరుగుతోంది. సినిమా ఇండస్ట్రీలో ఒక్కో మ్యూజిక్ డైరెక్టర్ వాళ్ల వాళ్ల రెమ్యునరేషన్లు పెంచేశారట. కారణం.. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ వల్లేనట. అనిరుధ్ రెమ్యునరేషన్ విషయంలో తగ్గడని, చాలా కాస్ట్లీ అని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రభావం మిగతా వాళ్లపై కూడా పడుతున్నట్లు తేలింది.
ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలోని టాప్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకరు అనిరుధ్. ఆయన చేసిన ప్రతి సినిమాలోని మ్యూజిక్ సూపర్ హిట్. ఈ మధ్యే అనిరుధ్ చేసిన 'జవాన్' సినిమా పాటలు అందరినీ తెగ ఆకట్టుకున్నాయి. ఇక ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర' సినిమాకి మ్యూజిక్ అందిస్తున్నాడు అనిరుధ్. అయితే, ఆయన రెమ్యునరేషన్ తెగ పెంచేశాడట. సినిమా రేంజ్, దాంట్లో ఉన్న స్టార్స్ ని బట్టి.. అనిరుధ్ రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు సినిమా వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్న మాట. దాదావు ఒక్కో సినిమాకి రూ.12 కోట్లు తీసుకుంటాడని చెప్తున్నారు. సినిమా రేంజ్ను బట్టి రూ.10 కోట్లకు తగ్గించుకుంటాడట అనిరుధ్. ఏదేమైనా రూ.8 కోట్ల కంటే తక్కువగా మాత్రం రెమ్యునరేషన్ ఉండదట అనిరుధ్కు.

## ఏ ఆర్ రెహ్మాన్ ఎంతంటే?

ఈ మధ్యకాలంలో వచ్చిన అనిరుధ్.. మినిమమ్ రూ.8 కోట్లు వసూలు చేస్తుంటే.. ఎప్పటి నుంచో ఇండస్ట్రీలో పాతుకుపోయిన మ్యూజిక్ డైరెక్టర్లు ఇప్పుడు తగ్గడం లేదు. వాళ్లు కూడా బాగానే కోట్ చేస్తున్నారట. ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ ఆస్కార్ మిగతా 4వ పేజీలో...

3వ పేజీ తరువాయి...

అవార్డు విన్నర్ ఏ ఆర్ రెహ్మాన్.. ఒక్కో సినిమాకి రూ.10 కోట్లు వసూలు చేస్తున్నారు. బుచ్చిబాబు డైరెక్షన్ లో రామ్ చరణ్ చేస్తున్న 'ఆర్సీ 16' సినిమాకి రెహ్మాన్ రూ.10 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం.

## 'పుష్ప' తర్వాత పెంచేసిన దేవీ..

తెలుగులో సూపర్ హిట్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకరు దేవీ శ్రీ ప్రసాద్. కెరీర్ మొదట్లో సూపర్ డూపర్ హిట్లు ఇచ్చిన దేవి ఆ తర్వాత మధ్యలో కొన్ని రోజులు గ్యాప్ ఇచ్చారు. ఇక ఇప్పుడు పుష్ప తో ఆయన రేంజ్ పెరిగిపోయింది. 'పుష్ప' సూపర్ హిట్ తో దేవీ కూడా రెమ్యునరేషన్ పెంచేశాడట. ఇప్పుడు ఆయన కూడా మినిమమ్.. రూ.8 కోట్లు లేనిదే ప్రాజెక్ట్ ఒప్పుకోవడం లేదని అంటున్నాయి సినీ వర్గాలు.

## ఎంఎం కీరవాణి కూడా..

ఎన్నో మెలోడియస్, హిట్ పాటలు అందించిన సీనియర్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకరు ఎం ఎం కీరవాణి. ఆయన కూడా తన రెమ్యునరేషన్ను అమాంతంగా పెంచేశారట. ఇక ఈ మధ్య కాలంలో ఆస్కార్ కూడా రావడంతో కీరవాణి రేంజ్ పెరిగిందనే చెప్పాలి. సినిమా సక్సెస్ అవ్వాలంటే ప్రతి ఎలిమెంట్ ఇంపార్టెంట్. ఈ నేపథ్యంలో మ్యూజిక్ కూడా చాలా కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే, మ్యూజిక్ డైరెక్టర్లకు అంత ప్రిఫరెన్స్ ఉంటుంది. అలా సినిమా హిట్ అయితే.. హీరో, హీరోలు రెమ్యునరేషన్ పెంచితే.. మ్యూజిక్ డైరెక్టర్లు కూడా అదే బాట పడుతున్నారు.

## త్రివిక్రమ్ అందుకే దూరమా..?

మహేష్ బాబుతో సినిమాలను తెరకెక్కించిన డైరెక్టర్లు నిర్వహించిన ఓ ఈవెంట్ కు త్రివిక్రమ్ హాజరు కాకపోవడానికి మైత్రీ మూవీ మేకర్స్ తో ఉన్న గ్యాప్ కారణమని తెలుస్తోంది. గతంలో త్రివిక్రమ్ మైత్రీ మూవీ మేకర్స్ దగ్గర అడ్వాన్స్ తీసుకుని కొన్ని కారణాల వల్ల ఆ అడ్వాన్స్ ను వెనక్కు ఇచ్చేశారు. అయితే త్రివిక్రమ్ అడ్వాన్స్ వెనక్కు ఇచ్చేసినా త్రివిక్రమ్ కు, మైత్రీ నిర్మాతలకు మధ్య గ్యాప్ ఏర్పడింది. సర్కారు వారి పాట ఈవెంట్ కు మైత్రీ మూవీ మేకర్స్ నుంచి త్రివిక్రమ్ కు పిలుపు రాలేదని మహేష్ తో గతంలో పని చేసిన డైరెక్టర్లకు పిలుపులు అందినా మహేష్ తో త్రివిక్రమ్ సినిమా ఉందని తెలిసి కూడా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు ఈ విధంగా చేశారని ఇండస్ట్రీలో వినిపిస్తోంది. కొన్నిరోజుల క్రితం త్రివిక్రమ్ వల్లే పవన్ మైత్రీ నిర్మాతల కాంబినేషన్ లో తెరకెక్కాల్సిన భవదీయుడు భగత్ సింగ్ షూట్ వాయిదా పడిందని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్ టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ డైరెక్టర్ కాగా మైత్రీ మూవీ మేకర్స్ టాలీవుడ్ లో టాప్ నిర్మాణ సంస్థ కావడం గమనార్హం.

## దర్శకులే నిర్మాతలు

దర్శకులు దర్శకత్వం మాత్రమే చేయాలి.. నిర్మాతలు ప్రొడక్షన్ మాత్రమే చేయాలనే బంధాల నుంచి బయటకు వస్తున్నారు. కొంతమంది నిర్మాతలతో వేగలేక సొంతంగా చిత్రాలను నిర్మిస్తున్నారు. దర్శకులైతే ఓ వైపు మెగాఫోన్ పట్టి బిజీగా ఉంటూనే.. మరోవైపు ప్రొడక్షన్ మొదలుపెట్టి సినిమాలు నిర్మిస్తున్నారు. తాజాగా మరో అగ్ర దర్శకుడు ఇదే చేస్తున్నారు. దర్శకులే నిర్మాతలు.. నిర్మాతలే దర్శకులు.. టాలీవుడ్లో ఎప్పట్నుంచో ఉన్న ట్రెండ్ ఇది. అగ్ర దర్శకులంతా ఇదే ఫాలో అవుతున్నారు. త్రివిక్రమ్, సుకుమార్ లాంటి దర్శకులైతే.. నిర్మాతలుగా చాలా బిజీ అయిపోయారు. సుకుమార్ రైటింగ్స్, త్రివిక్రమ్ ప్రొడక్షన్లో దాదాపు మూడు నాలుగు సినిమాలు సెట్స్పై ఉన్నాయిప్పుడు.

దర్శకులే నిర్మాతలు.. నిర్మాతలే దర్శకులు.. టాలీవుడ్లో ఎప్పట్నుంచో ఉన్న ట్రెండ్ ఇది. అగ్ర దర్శకులంతా ఇదే ఫాలో అవుతున్నారు. త్రివిక్రమ్, సుకుమార్ లాంటి దర్శకులైతే.. నిర్మాతలుగా చాలా బిజీ అయిపోయారు. సుకుమార్ రైటింగ్స్, త్రివిక్రమ్ ప్రొడక్షన్లో దాదాపు మూడు నాలుగు సినిమాలు సెట్స్పై ఉన్నాయిప్పుడు. ఫార్చున్ ఫోర్ సంస్థలో త్రివిక్రమ్ సతీమణి సాయి



సౌజన్య నిర్మాతగా వరస సినిమాలు వస్తున్నాయి. సితార ఎంటర్టైన్మెంట్స్తో కలిసి ఎన్బీకే 109, లక్కీ భాస్కర్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలు నిర్మిస్తున్నారు. ఈ మధ్యే టిల్లు స్క్వేర్ సైతం ఇదే సంస్థలో వచ్చింది. ఇక సుకుమార్ రైటింగ్స్ నుంచి పుష్ప 2, ఆర్సీ16 రాబోతున్నాయి. అలాగే దర్శకుడు పూరీ జగన్నాథ్ ఎప్పట్నుంచో నిర్మాతగా బిజీగా ఉన్నారు. తాజాగా రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న డబుల్ ఇస్మార్ట్ ఈయన నిర్మాణంలోనే వస్తుంది. కొరటాల శివ సైతం ఇప్పుడు నిర్మాతగా మారుతున్నారు. ఈయన సమర్పణలో కృష్ణమ్మ అనే సినిమా వస్తుంది. సత్యదేవ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి గోపాలకృష్ణ దర్శకుడు. మే 3న విడుదల కానుంది కృష్ణమ్మ. హరీష్ శంకర్ సైతం ప్రొడక్షన్లోకి వచ్చారు. వెబ్ సిరీస్లతో పాటు సినిమాలకు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు హరీష్. అనిల్ రావిపూడి ఆ మధ్య గాలి సంపత్ నిర్మాణంలో భాగం అయ్యారు. బ్రహ్మాస్త్ర తెలుగు వర్షన్కు సమర్పకుడిగా ఉన్నారు రాజమౌళి. ఇక అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలకు సందీప్ వంగా దర్శకుడే కాదు నిర్మాత కూడా. మొత్తానికి డైరెక్టర్స్ అంతా నిర్మాతలుగానూ బిజీగా ఉన్నారిప్పుడు.




సెన్సేషనల్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ కొన్నేండ్ల నుంచే సొంతంగా సినిమాలు నిర్మిస్తున్నారు. వర్మ క్రియేషన్స్, ఫిలిం కంపెనీ, డెన్ ప్రొడక్ట్స్ వంటి బ్యానర్స్ మీద ఆర్జీవీ సినిమాలు రూపొందిస్తుంటారు. కొన్ని చిత్రాలకు సమర్పకులుగానూ వ్యవహరిస్తుంటారు. వర్మ శిష్యుడు పూరీ జగన్నాథ్ కూడా ఆయన బాటలోనే నడిచారు. మొదట్లో 'వైష్ణో అకాడమీ' పేరు మీద సినిమాలు తీసిన పూరీ.. ఆ తర్వాత 'పూరీ జగన్నాథ్ టూరింగ్ టాకీస్' సంస్థలో కొన్ని చిత్రాలు నిర్మించారు. డైరెక్టర్ దశరథ్ ఆ మధ్య 'లవ్ యూ రామ్' అనే చిత్రాన్ని సమర్పించారు. అలానే బంగార్రాజు దర్శకుడు కల్యాణ్ కృష్ణ కురసాల ఇటీవల 'లంబసింగి' అనే చిత్రంతో నిర్మాతగా మారారు. దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి గతంలో 'విశ్వామిత్ర క్రియేషన్స్' అనే బ్యానర్ స్థాపించి తన భార్య రమ సమర్పణలో 'యమదొంగ' సినిమా చేసారు. ఆ తర్వాత 'అందాల రాక్షసి' చిత్రానికి నిర్మాతగా వ్యవహరించారు. 'బ్రహ్మాస్త్రం' అనే హిందీ సినిమాని తెలుగులో సమర్పించిన జక్కన్న.. ఇప్పుడు ఆక్సిజన్, డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ వంటి రెండు చిత్రాలకు ప్రెజెంటర్ గా వ్యవహరిస్తున్నారు. ధమాకా దర్శకుడు త్రినాథరావు నక్కిన తాజాగా 'నక్కిన నేరేటివ్స్' అనే ప్రొడక్షన్ హౌస్ ఏర్పాటు చేసి నిర్మాతగా అదృష్టాన్ని పరీక్షించుకోడానికి రెడీ అయ్యారు. యంగ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'భద్రకాళి పిక్చర్స్' అనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి తన సోదరుడు ప్రణయ్ వంగాతో కలిసి సినిమాలు నిర్మిస్తున్నారు. తన డెబ్యూ మూవీ 'అర్జున్ రెడ్డి' ని స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన సందీప్.. 'యానిమల్' వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ నిర్మాణంలోనూ భాగస్వాములుగా ఉన్నారు. రాబోయే 'స్పిరిట్' మూవీలోనూ తన ప్రొడక్షన్ హౌస్ ను భాగం చేయనున్నారు. స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి 'సరెండర్ 2 సినిమా' అనే బ్యానర్ పెట్టి, తాను డైరెక్ట్ చేసే సినిమాల నిర్మాణంలో పెట్టుబడులు పెడుతున్నారు.

సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మొదటి నుంచీ తన 'అమిగోస్ క్రియేషన్స్' సంస్థలో సినిమాలు రూపొందిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'కుబేర' మూవీ ప్రొడక్షన్ కూడా చూసుకుంటున్నారు. మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ 'స్వప్న సినిమాస్' బ్యానర్ మీద 'జాతిరత్నాలు' సినిమా నిర్మించి మంచి హిట్టు కొట్టాడు. క్రియేటివ్ డైరెక్టర్ తేజ 'చిత్రం మూవీస్' అనే పేరు మీద సినిమాలు నిర్మిస్తే.. దర్శక నటుడు రవిబాబు 'ఫ్లయింగ్ ఫాగ్స్' ప్రొడక్షన్ లో సినిమాలు రూపొందిస్తుంటారు. గతంలో 'గుడ్ ఫ్రెండ్స్ గ్రూప్' తో కలిసి సినిమాలు తీసిన 'రాజా సాబ్' డైరెక్టర్ మారుతి.. ఆ తర్వాత మారుతి టాకీస్, మారుతి మీడియా హౌస్ ప్రొడక్షన్ పేర్లతో చిత్రాలు నిర్మించడం ప్రారంభించారు. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తన సినిమాలన్నీ 'ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్' బ్యానర్ లో చేస్తుంటారు. ప్రస్తుతం అనుష్కతో 'ఘాటి' అనే మూవీ తెరకెక్కిస్తున్నారు. రచ్చ దర్శకుడు సంపత్ నంది 'సంపత్ నంది టీమ్ వర్క్స్' అనే బ్యానర్ లో తీస్తున్నారు. ఇటీవలే తమన్నా భాటియాతో 'ఓదెల 2' చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకెళ్లారు. 'జానీ' సినిమాతో దర్శకుడిగా మారిన హీరో పవన్ కల్యాణ్.. అప్పట్లో 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' పేరుతో నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసారు. త్రివిక్రమ్ తో కలిసి 'చల్ మోహన రంగా' నిర్మాణంలో భాగం పంచుకున్నారు. 'ఫలక్ నుమా దాస్' చిత్రంతో డైరెక్టర్ గా మారిన హీరో విశ్వక్ సేన్.. 'విశ్వక్ సేన్ సినిమాస్' బ్యానర్ లో సొంతంగా సినిమాలు చేసుకుంటున్నారు. గతేడాది తన స్వీయ దర్శక నిర్మాణంలో 'దాస్ కా ధమ్కీ' మూవీని తెరకెక్కించారు. 'జోష్' డైరెక్టర్ వాసు వర్మ సైతం సినీ నిర్మాణంలోకి వచ్చారు. 100 డైరెక్టర్ అజయ్ భూపతి 'ఎ క్రియేటివ్ వర్క్స్' అనే ప్రొడక్షన్ హౌస్ స్థాపించి, 'మంగళవారం' సినిమా రూపొందించారు. ఓ బేబీ దర్శకుడు సాయి రాజేశ్ 'అమృతా ప్రొడక్షన్స్' బ్యానర్ లో 'కలర్ ఫోటో' సినిమా తీసి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. గుణ శేఖర్ 'గుణ టీమ్ వర్క్స్' లో రుద్రమదేవి, శాకుంతలం వంటి భారీ బడ్జెట్ హిస్టారికల్ మూవీస్ తెరకెక్కించారు. అలానే వైవిఎస్ చౌదరి 'బొమ్మరిల్లు' అనే బ్యానర్ స్థాపించి గతంలో సినిమాలు నిర్మించారు. ఇలా అనేకమంది దర్శకులు నిర్మాతలుగా మారి రెండు పడవల మీద ప్రయాణం సాగించారు. వారిలో కొందరు రెండు క్రాఫ్టు లోనూ సక్సెస్ అయితే, మరికొందరు మాత్రం నిర్మాతలుగా సినిమాలు తీసి దివాలు తీశారు. అదే సమయంలో కొందరు ప్రొడ్యూసర్స్ కూడా డైరెక్టర్లుగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సీనియర్ నిర్మాత ఎమ్మెస్ రాజు ఈ మధ్య కాలంలో 'డర్టీ హరి' '7 డేస్ 6 నైట్స్' 'మళ్ళీ పెళ్లి' లాంటి సినిమాలను డైరెక్ట్ చేసారు. నిర్మాత అభిషేక్ నామా 'డెవిల్' మూవీ కోసం మెగా ఫోన్ పట్టుకున్న సంగతి తెలిసిందే.

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు






## ఫ్యామిలీ స్టార్.. ఓటీటీ సౌండ్ ఎలా ఉందంటే

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటించిన ఫ్యామిలీ స్టార్ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. దిల్ రాజు నిర్మించిన ఈ సినిమాకు పరశురామ్ దర్శకత్వం వహించాడు. ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందిన ఈ సినిమాలో విజయ్ ఫ్యామిలీ స్టార్‌గా అద్భుతమైన నటనతో మెప్పించాడు. మృణాల్ ఠాగూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన విషయం తెలిసిందే. ఇక సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటుంది అని మేకర్స్ విడుదలైనప్పుడే ప్రత్యేకంగా తెలియజేశారు. ముఖ్యంగా నిర్మాత దిల్ రాజు ఫ్యామిలీ ఆడియన్స్‌ను డైరెక్ట్‌గా కలిసి సినిమా రెస్పాన్స్ గురించి తెలుసుకున్నారు. ఇక ఈ సినిమా పై కావాలని కొంతమంది నెగటివ్ ప్రచారాలు చేశారు అని కూడా ఆయన తనదైన శైలిలో వివరణ ఇచ్చారు. ఇక ఫ్యామిలీ స్టార్ సినిమా రీసెంట్‌గా ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే. అమెజాన్ ప్రైమ్ వీడియోలో సడన్‌గా దర్శనం ఇచ్చిన ఫ్యామిలీ స్టార్ ఇప్పటికీ కూడా అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంటున్నట్లుగా మేకర్స్ తెలియజేశారు. ఇక దానికి సంబంధించిన కామెంట్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. సినిమాలో విజయ్ ఒక ఫ్యామిలీ కోసం నిలబడిన విధానం ఎంత గానో ఆకట్టుకుంటుంది అని అలాగే లవ్ సీన్స్ కూడా చాలా బాగున్నాయి అని మరికొందరు పాజిటివ్‌గా కామెంట్ చేస్తున్నారు. ఈ అప్ డేట్ ట్విస్ట్ ఊహించ లేదు ఫ్యామిలీ స్టార్ సినిమాలో కళ్యాణి వచ్చావచ్చా సాంగ్ కూడా ఓ వర్గం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రత్యేకంగా ఈ పాటను ప్రమోట్ చేసిన విధానం కూడా సినిమాపై మంచి హైప్ క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు ఓటీటీ లో కూడా ఓ వర్గం ఆడియన్స్ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. విజయ్ దేవరకొండ ఎలాంటి సినిమా చేసిన కూడా అందులో డిఫరెంట్ పాయింట్ ఉంటుంది అని చెప్పవచ్చు. ఇక ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా అతను చేసిన ప్రయోగం ఓటీటీలో మంచి రెస్పాన్స్ అందుకుంటుంది. ఇండియాలోనే కాకుండా అమెరికాలో కూడా ఈ సినిమాను అమెజాన్‌లో ఎంతో ఆసక్తిగా చూస్తున్నట్లు తెలుస్తోంది. టాప్ ట్రెండింగ్ లిస్టులో ఉన్నట్లు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం ఈ రౌడీ స్టార్ దిల్ రాజుతోనే మరో సినిమా చేసేందుకు సిద్ధమవు తున్నాడు. అది కూడా పొలిటికల్ టచ్ ఉన్న సినిమా అని తెలుస్తోంది. ఫ్యామిలీ స్టార్ ప్రమోషన్స్ లోనే దిల్ రాజు విజయ్ తో చేయబోయే సినిమాలపై క్లారిటీ ఇచ్చాడు. మరో రెండు సినిమాలు చేసేందుకు అగ్రిమెంట్ కూడా చేసుకున్నట్లు ఆయన వివరణ ఇచ్చారు.

## ఈవారం ఓటీటీ వినోదాల విందు జాబితా

ప్రముఖ ఓటీటీలు అన్నీ కూడా ప్రతి శుక్రవారం తమ వినియోగదారులకు కొత్త కొత్త కంటెంట్ ను ఇచ్చేందుకు పోటీ పడుతున్నాయి. థియేట్రికల్ రిలీజ్ తో పోల్చితో ఓటీటీ స్ట్రీమింగ్ సినిమాలు మరియు వెబ్ సిరీస్ ల విషయంలోనే ప్రేక్షకులు చాలా ఆసక్తిని కనబర్చుతున్నారు. తెలుగు ప్రేక్షకులు చాలా రోజులుగా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న యూత్ ఫుల్ చిత్రం మంజుమ్మెల్ బాయ్స్. మలయాళంకు చెందిన ఈ సినిమాను తెలుగులో డబ్ చేశారు. థియేట్రికల్ రిలీజ్‌లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మలయాళ బ్లాక్బస్టర్ ఈ ఏడాది మేటి సినిమాల్లో ఒకటిగా నిలిచిన విషయం తెల్సిందే. ఎట్టకేలకు ఈ సినిమా డిస్నీ ప్లస్ హాట్స్టార్ లో మే 5 నుంచి స్ట్రీమింగ్ అవ్వబోతుంది. ఖచ్చితంగా ఓటీటీ లో ఈ సినిమా ఘన విజయం సాధించడం ఖాయం.

బాలీవుడ్ హర్రర్ థ్రిల్లర్ సైతాన్ కూడా మోస్ట్ వాంటెడ్ ఓటీటీ మూవీ అనడంలో సందేహం లేదు. అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ప్రభావం చూపించింది. మే 3న ఈ సినిమాను నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ చేయబోతున్నారు.


ఇంగ్లీష్ ఫాంటసీ కామెడీ వోంకా కోసం ఓటీటీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ కామెడీ థ్రిల్లర్ ను మే 3 నుంచి జియో సినిమా లో స్ట్రీమింగ్ చేయవచ్చు.

మే 2 న 'ది ఐడియా ఆఫ్ యు' అనే రొమాంటిక్ డ్రామా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవ్వబోతుంది. హాలీవుడ్ స్టార్స్ నటించిన మేడమ్ వెబ్ ను మే 16న ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ చేయబోతున్నారు.



# షావుకారు




విజయా వారి నుడి వచ్చిన అద్భుతమైన ఒక సినిమా షావుకారు. ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో 7 ఏప్రిల్ 1950న విదుదలైన దీనిని నాగిరెడ్డి గారు నిర్మించారు. ఈ చిత్రానికి సంగీతం ఘంటశాల. తారాగణం షావుకారు జానకి, నందమూరి తారక రామారావు, గోవిందరాజులు సుబ్బారావు, ఎస్.వి.రంగారావు,శాంతకుమారి, పద్మనాభం, వల్లభజోస్యుల శివరాం, వంగర,

## చిత్రకథ

వడ్డీ వ్యాపారం చేసుకునే చెంగయ్య (గోవిందరాజుల సుబ్బారావు), రామయ్య (శ్రీవాత్సవ) బావా బావమరుదులు. ఇరుగుపొరుగులో ఉంటారు. రామయ్య కూతురు సుబ్బులు అంటే చెంగయ్యకు ఇష్టం. ఆమెను కొడుకు సత్యం (యన్.టి.రామారావు) ద్వారా కోడలిగా చేసుకోవాలనేది ఆయన ఆశ.. చెంగయ్య దగ్గర పనిచేసే రౌడీ సున్నం రంగడు (యస్.వి.రంగారావు) బాకీలు వసూలుచేసి పెడుతుంటాడు. ఈ రెండు కుటుంబాల మధ్యా ఆప్యాయతలు వెల్లివిరిసేవి. చెంగయ్య తండ్రి హయాములో ఒక ధర్మ సత్రం కట్టించారు. అందులో బీదాబిక్కీ జనంవుంటుంటారు. బంగారయ్య అనే వ్యాపారి తన పెద్దకొడుకు వరాలు(రేలంగి)సత్రంలో ఒక పక్క కొట్టు పెట్టుకుంటాడని, సత్రంలో వుండే వాళ్ళూ ఉండవచ్చని, అవసరమైతే అద్దె కూడా ఇస్తామని చెబుతాడు. రంగడు, పంతులు మాటల మీద చెంగయ్య మౌనంగా అంగీకరిస్తాడు. ఐతే కొట్టు పెట్టిన తొలిరోజే బంగారయ్య కొడుకులు అక్కడ ఉన్న జనాలను వెళ్లగొడతారు. గుడ్డి తాత సామాను కూడా గిరాటు వెయ్యడం చూసిన గ్రామస్తులు కొట్టులో సామాను బయట పారవేస్తారు. బంగారయ్య కొడుకులతో చెంగయ్య దగ్గరకు వచ్చి గ్రామస్తులు చెంగయ్యను అవమానించారని చెబుతాడు.

పోలీసు పంచాయతీలో చంగయ్యకు ధర్మసత్రం పట్ల ఉన్న హక్కుగురించి పంతులు(వంగర), రామయ్య సాక్షమిస్తారు. రామయ్య చెంగయ్యకు సత్రాన్ని అద్దెకు ఇచ్చే హక్కు లెదని చెప్పడంతో చెంగయ్య కోపగిస్తాడు. రెండు ఇళ్ళకు మధ్య ఉన్న తలువు మూసేపిస్తాడు. సత్యం తండ్రి ని విడిచి పట్నం వెళ్ళి పోతాడు. రంగడి మాటలతో చెంగయ్య కోపం పెరుగుతుంది. తనకు రావలసిన బాకీ కోసం రామయ్య పైవత్తిడి తెచ్చాడు. నారాయణ కొంచెం దుడుకు మనిషి. నారాయణ భార్య నగలు అమ్మి తీర్చబోతే అంతకు ముందు రామయ్య కొంత బాకీ తీర్చగా దానికి నోటుమీద చెల్లువేయలేదు. ఆ విషయాన్ని దాచిపెట్టి పూర్తిగా చెల్లించమంటాడు చెంగయ్య. రాతర్వేళ రంగడు నారాయణ పంటను తగులబెట్టబోతే నారాయణ కొడతాడు. చెంగయ్య దగ్గరకు వచ్చి నారాయణ చెంగయ్యను దూషిస్తుంటె ఉప్పు తిన్న వాడిగా అడ్డుకున్నానని అందుకు నారాయణ తనను కొట్టాడని చెబుతాడు. చెంగయ్య తప్పుడు కేసు పెట్టిస్తాడు. చెంగయ్య దగ్గరకు వచ్చి తన అన్నను క్షమించమంటుంది జానకి. చెంగయ్య అంతా తనచేతులనుండి దాటిపోయిందని చెబుతాడు. నారాయణ జైలుపాలౌతాడు.

పట్నంలో కొడుకును చూడడానికి వెళ్ళిన చెంగయ్య, తన కొడుకు సత్యం జైల్లో వుండడాన్ని తెలుసుకుంటాడు. నిజానికి సత్యంకూడా చేయని నేరానికి స్నేహితుని కుట్రవల్ల జైలు పాలవుతాడు. అప్పీలు కోసం దరఖాస్తు పై సంతకం పెట్టమంటే సత్యం తిరస్కరిస్తాడు.తన ప్రమేయంతో కొన్ని, తన ఉదాసీనతతో కొన్ని, తనకు తెలియకుండా జరిగిన సంఘటనలు కొన్ని ఈ స్థితి కల్పించాయని చెంగయ్యకు అర్ధమౌతూ ఉంది. రంగడు తనపెరు చెప్పి అప్పులు తిసుకుంటున్నట్టు తెలుస్తుంది. వాడిని తన బాకీలు వసూలు చేయవద్దని చెబుతాడు. రంగడు తామిద్దరు కలిసి చాలా పనులు చేసామని అవి గుర్తుంచుకోమని చెబుతాడు. ఐతే ఇష్టం వచ్చినట్టు చేసుకోమని చెంగయ్య చెబుతాడు. స్వతహాగానే అంతర్ముఖుడు, ముభావి ఐన చెంగయ్య మరింత ఒంటరి ఐపోయాడు. గత దీపావళి నుండి ఈ దీపావళి వరకు జరిగి మార్పులు తెలుస్తున్నాయి. ఈలోగా చెంగయ్యకు ఎదురు తిరిగిన రంగడు చెంగయ్య ఇంటిని దోచుకోవాలని పథకం వేస్తాడు. పథకం గురించి కూపీ లాగిన చాకలి రామి(కనకం) సుబ్బులుకు చెబుతుంది. చెంగయ్య మావ మీద కోపంతో సుబ్బులు ఈ విషయం రహస్యంగాఉంచుతుంది. మనసు నెమ్మళించక వదినకు ఈ విషయం చెబుతుంది. శాంతమ్మ బుర్రకథ దగ్గరకు వెళ్ళిన మావగారికి ఈ సంగతి చెప్పడానికి వెళుతుంది. ఈ లోగా సుబ్బులు ఉండబట్టలేక గోడదూకి చెంగయ్యను నిద్రలేవుతుంది. అనుకోకుండా వచ్చిన సుబ్బుల్ని చూసి ప్రమాదాన్ని పట్టించుకోకుండా సంతోషపడి పోతాడు. సుబ్బులు రంగడి సంగతి చెప్పి బయటకు వెళ్ళిపోదామని బతిమాలుతుంది. సుబ్బులు ఎంతచెప్పినా చెంగయ్య బయటకు రాడు. రంగడు, దొంగలతోవచ్చి స్థంభానికి కట్టి హింసించినా ఇనపపెట్టె తాళాల ఆచూకీ చెప్పడు. సుబ్బుల్ని కూడా హింసించడం మొదలు పెట్టగానే తాళాలు ఎక్కడున్నది చెప్పేస్తాడు. పెట్టె తాళం తెరిచేసమయానికి రామయ్య గ్రామస్థులతొ వచ్చి రంగడిని, అతని బృాందాన్ని బంధిస్తారు. రామయ్య కుటుంబానికి ఎంతో అన్యాయం చేసినా వారు తనను రక్షించినందుకు చెంగయ్య పశ్చాత్తాపంతో కుమిలిపోతాడు. సత్యం, నారాయణ జైలునుంచి తిరిగి వస్తారు. సత్యంతో సుబ్బులుకు పెళ్ళి జరుగుతుంది.




## సినిమాలో కొన్ని విశేషాలు

చిత్ర మకుటం షావుకారు. ఆ పాత్ర చిత్రకథలో ప్రతి నాయకుడు వంటిది. మరో వైపు నుండి చూస్తే చిత్రకథానాయకుడూ ఆయనే. విలన్గా అనిపిస్తూ భావోద్వేగాలను పండిచేపాత్ర. దర్శకుడికి ఈ పాత్రపై మక్కువ వలన దానిని నమ్మకాల మధ్య, అనుభందాల మధ్య ఉండే విషయాలను చూపిస్తూ, మాట పట్టింపులను బట్టి మనుషులు మనస్తత్వాలు ఎలా మార్చుకొంటారో చూపించారు.

చక్రపాణి రూపొందించిన ఈ పాత్ర సాధారణ చిత్రాలలోని విలన్ పాత్రలకు ఎంతో భిన్నమైనది.మనుషులకు, పెద్దకుటుంబాలలో వ్యక్తులకు సహజమైన భావోద్వేగాలు ఈ పాత్రలో కనిపిస్తాయి.

చెంగయ్య లో పశ్చాత్తాపంకూడా ఒక్కసారిగా జతరిగింది కాదు. పాత్రలోని అంతరంగకల్లోలం చిత్రపొడుగూతా అవగతమౌతూనే ఉంది.అర్ధ రాత్ర సుబ్బుల్ని గుమ్మంలో చూసిన చెంగయ్య స్పందన తెలియజెస్తుంది. తను చేస్తున్నది మంచో చెడో తెలుసుకోలేని అవివేకి కాదు చెంగయ్య పాత్ర. నిజాన్ని ఒప్పుకోవడంలో అడ్డువచ్చే అభిజాత్యం అతనిలో ఎక్కువ. నీచెంగయ్య మావ ఎవరినమాటా వినడే అంటాడు సుబ్బులుతో.

## పాటలు

1.ఇంతేనన్నా నిజమింతేనన్నా గుట్టురెరిగిన గురురాయలు మాధవపెద్ది సత్యం
2.ఏమనెనే చిన్నారి ఏమనెనే వన్నెల సిగవువ్వా కనుసన్నలలో ఘంటసాల
3.తెలుపవేలనే చిలుకా పలుకవేలనే బదులు రావు బాలసరస్వతీ దేవి, ఘంటసాల
4.తెలుపవేలనే చిలుకా పలుకవేలనే బదులు పలుకవేలనే రావు బాలసరస్వతీ దేవి
5.దీపావళి దీపావళి ఇంటింట ఆనంద దీపావళి మాయింట- రావు బాలసరస్వతీ దేవి
6.దీపావళి దీపావళి ఇంటింట ఆనంద రావు బాలసరస్వతీ దేవి, శాంతకుమారి బృాఎందం
7.పలుకరాదటే చిలుకా సముఖములో రాయభారమెందులకే ఘంటసాల
8.భాగవత పఠనం ఎం. ఎస్. రామారావు
9.బలే దొరలకు దొరకని సొగసు అనువుగ దొరుకును రంగయ్య టి. కనకం
10.మారిపోవురా కాలము మారుట దానికి సహజమురా మాధవపెద్ది సత్యం
11.వలపుల వలరాజా తామసమిక చాలురా విరిశరములకిక జిక్కి, పిఠాపురం
12.విరహవ్యధ మరచుకథ తెలుపవే ఓ జాబిలి పిఠాపురం, జిక్కి
13.శ్రీలుచెలంగే భారతభూమిన (హరికథ) ఘంటసాల (మోపర్రు దాసు వ్యాఖ్యాంతో)

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# మళ్లీ బాహుబలి అవంతికలా



కొన్నేళ్ల క్రితం 'బాహుబలి' రిలీజైంది. భారతీయ సినిమా దశ దిశను మార్చిన చిత్రమిది. ఇందులో మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా అవంతికగా నటించి మెప్పించింది. ఈ పాత్ర గురించి చాలా చర్చ సాగింది. ప్రభాస్ శివుడి పాత్ర అవంతికను అమితంగా ప్రేమిస్తుంది. తన ప్రేయసి కోసం చాలా సాహసాలు చేస్తాడు శివుడు. ఒక రొమాంటిక్ సాంగ్‌లో తనతో అద్భుతంగా రొమాన్స్ చేస్తాడు. అలాగే మంచు కొండల్లో భారీ పోరాట దృశ్యాల్లో, కొన్నిసార్లు బంధిపోట్ల గుంపులో వీరనారిగా కనిపిస్తుంది. కత్తి పోరాటాలు కూడా చేసింది తమన్నా. అయితే ఇంత చేసినా కానీ తమన్నా పాత్రకు సరైన గుర్తింపు రాలేదు. ఆ పాత్రను తీవ్రంగా విమర్శించారు. తమన్నా పాత్ర పరిమితంగానే ఉందని కొందరు క్రిటిక్స్ విమర్శించగా, ముంబైకి చెందిన ఒక ప్రముఖ క్రిటిక్.. తమన్నా పాత్ర రేకి గురైందని కూడా విమర్శిస్తూ కథనాలు రాయడం హాట్ టాపిక్ అయింది. అదంతా గతం అనుకుంటే వర్తమానంలో తమన్నా మరోసారి తనకు మంచి పేరు తెచ్చే పాత్రలో కనిపిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. మంచు విష్ణు తన భారీ పాన్ ఇండియా చిత్రం కన్నప్పులో తమన్నా కోసం ఒక స్పెషల్ రోల్ ఇచ్చారనేది గుసగుస. ఈ అప్‌డేట్ ట్విస్ట్ ఊహించలేదు కన్నప్పులో తమన్నా స్పెషల్‌గా కనిపిస్తుందని [illegible] చెబుతున్నారు. నిజానికి భారీ బడ్జెట్ చిత్రం కన్నప్పపై భారీ బజ్ ఉంది. నిర్మాతగా రాజీ అన్నదే లేకుండా నిర్మిస్తున్నారు మంచు విష్ణు. ఈ సినిమాతో ఘనవిజయం అందుకునేందుకు ఏ ఒక్క చిన్న అవకాశాన్ని కూడా వదిలి పెట్టడం లేదు. ముఖ్యంగా పాన్-ఇండియాలో సత్తా చాటాలని కలలుకంటున్నాడు. ఇందులో ప్రతిభావంతురాలైన కథానాయిక తమన్నా ఒక ప్రత్యేక గీతంలో కనిపించే వీలుందని కూడా టాక్ వినిపిస్తోంది. అయితే జైలర్ తరహాలో కేవలం ప్రత్యేక గీతానికే పరిమితమవుతుందా? లేక పాటతో పాటు నటనకు స్కోప్ ఉన్న సీన్స్ లో కనిపిస్తుందా? అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.



# దీపికా తగ్గడానికి తగ్గకపోవడానికి ఛాన్సెస్

పాన్ ఇండియా చిత్రం 'కల్కి 2898' ఎట్టకేలకు రిలీజ్ కి ఫిక్సైన సంగతి తెలిసిందే. జూన్ 27న సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కి ఇంకా నెల రోజులకు పైగా సమయం ఉంది. దీంతో యూనిట్ పెద్ద ఎత్తున ప్రమోషన్ కార్యక్రమాలకు సిద్ధమవుతోంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతున్న సినిమా కావడంతో ప్రచారం కూడా అదే ఎత్తున ప్లాన్ చేస్తున్నారు. వీలైనంత వరకూ సినిమాలో నటించిన వారంతా ప్రచారానికి హాజరయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. బాలీవుడ్ నుంచి అమితాబచ్చన్...కోలీవుడ్ నుంచి కమల్ హాసన్ కూడా వచ్చే అవకాశం ఉంది.

మరి హీరోయిన్ గా నటించిన దీపికా పదుకొణే పరిస్థితి ఏంటి? అంటే ఆమె గర్భం దాల్చడంతో ప్రచారానికి హాజరయ్యే అవకాశం లేదని రెండు..మూడు రోజులుగా సోషల్ మీడయాలో ప్రచారం సాగుతుంది. దీపిక నెలల గర్భవతి కావడంతో హాజరవ్వడానికి అవకాశాలే లేవని అంతా భావిస్తున్నారు. కానీ తాజాగా అందుతోన్న సమాచారం ప్రకారం దీపిక కేవలం ముంబై వెలుపల మాత్రమే ప్రచారంలో పాల్గొంటుందని ముంబై దాటి వచ్చే అవకాశం లేదని మెజార్టీ వర్గం భావిస్తుంది. హైదరాబాద్..చెన్నై..బెంగుళూరు లో జరిగే ఈవెంట్లకు సంబంధించి దీపిక ప్రచారానికి సంబంధించి కొన్నిరికార్డింగ్లు సిద్ధం చేస్తుందని..ఈవెంట్ లో వాటిని ప్రదర్శిస్తారని వినిపిస్తుంది. మరి నిజంగా అలా జరుగుతుందా? లేక లైవ్ ఈవెంట్లకు హాజరవుతుందా? అన్నది చూడాలి. కరీనా కపూర్... అలియాభట్ లాంటి హీరోయిన్లు తమ సినిమాల్ని గర్భం దాల్చినప్పుడు కూడా ప్రమోట్ చేసారు. హైదరాబాద్ ...చెన్నై లాంటి లైవ్ ఈవెంట్లకు హాజరయ్యారు. అన్ని రకాల జాగ్రత్తలతో వాళ్లు ఆ ఈవెంట్లలో పాల్గొన్నారు. అలియాభట్ అయితే గర్భం దాల్చినా షూటింగ్ లో పాల్గొంది. హాలీవుడ్ సినిమా లో యాక్షన్ సన్నివేశాల కోసం రెండు నెలలు గర్భిణీ అయినా పాల్గొంది. ఆ సమయంలో మెడికల్ ఎమెర్జెన్సీ అన్నింటిని చిత్ర యూనిట్ ఏర్పాటు చేసింది. స్పాట్ లో అంబులెన్స్..డాక్టర్లను అందుబాటులో ఉంచారు. షూటింగ్ సమయంలో ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ఆ సన్నివేశాల్ని పూర్తి చేసింది. దీపిక విషయంలో అంత రిస్క్ అవసరం లేదు. కేవలం ఈవెంట్కి హాజరై వెళ్లడమే. ముంబై లో ఫ్లైట్ ఎక్కితే హైదరాబాద్ లో ల్యాండ్ అవుతుంది. అక్కడ నుంచి కారులో హోటల్ కి ...ఈవెంట్ స్పాట్ కి మాత్రమే చేరుకుంటుంది. మరి దీపిక ఆ ఛాన్స్ తీసుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.



# టాలీవుడ్ టార్గెట్ 4500 కోట్లా ?

2024 టాలీవుడ్ బాక్సాఫీస్ టార్గెట్ ఫిక్సైందా? బాలీవుడ్ కన్నా టాలీవుడ్ బాక్సాఫీస్ ముందంజలో ఉందా? అంటే అవుననే తెలుస్తోంది. గతేడాది ఇండియన్ బాక్సాఫీస్ వద్ద బాలీవుడ్ దే అప్పర్ హ్యాండ్ అయింది. కానీ ఈసారి ఆ ఛాన్స్ టాలీవుడ్ తీసుకోబోతుంది. ఇక్కడ నుంచి భారీ పాన్ ఇండియా సినిమాలురిలీజ్ అవుతున్నాయి. అందులోనూ నలుగురు హీరోలు ప్రముఖంగా బాక్సాఫీస్ టార్గెట్ చేసినట్లు కనిపిస్తుంది. ప్రభాస్ నటిస్తోన్న 'కల్కి 2898' ఎట్టకేలకు జూన్ 27 న రిలీజ్ ఫిక్సయింది. నాగ్అశ్విన్ దర్శకత్వం వహిస్తోన్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ పై భారీ అంచనాలే ఉన్నాయి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 1500 కోట్లకు పైగ వసూళ్లు సాధించే అవకాశం ఉందని ట్రేడ్ అంచనా వేస్తుంది. ప్రభాస్ గత పాన్ ఇండియా రిలీజ్ లు బేస్ చేసుకుని ఈ అంచనా వేస్తున్నారు. 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి 2500 కోట్లకు పైగా రాబట్టిన నటుడతను. అటుపై ప్లాప్ టాక్ తెచ్చుకున్న' సాహో'.. 'రాధేశ్యామ్'..'ఆదిపురుష్' లాంటి చిత్రాలు మూడు కలిపి 600 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టాయి. పెట్టిన పెట్టుబడకి ఆ మూడు చిత్రాలు నష్టాల్ని కూడా పూడ్చలేకపోయాయి. బాస్! అటుపై రిలీజ్ అయిన సలార్ సీజ్ ఫైర్ మాత్రం 700 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. దీంతో ప్రభాస్ మార్కెట్ మళ్లీ స్పీడప్ అయింది. ఆలెక్కలు ప్లస్ నాగ్ అశ్విన్ గత ట్రాక్ తో 'కల్కి 2898' 1500 కోట్ల వరకూ రాబట్టే అవకాశం ఉందని వినిపిస్తుంది. ఇక ఆగస్టులో భారీ అంచానల మధ్య ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తోన్న 'పుష్ప-2' రిలీజ్ అవుతుంది. ఎలాంటి అంచనాలు లేకుండానే పాన్ ఇండియాలో 'పుష్ప' భారీ వసూళ్లు



సాధించిన నేపథ్యంలో రెండవ భాగం 1000 కోట్లు వసూళ్లు టార్గెట్ గా బరిలోకి దిగుతుంది. అంతకు మించే వసూళ్లు చేస్తుందని మేకర్స్ అంచనా వేస్తున్నారు. ఈ అప్ డేట్ ట్విస్ట్ ఊహించలేదు అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ -శంకర్ కాంబినేషన్ లో రిలీజ్ అవుతోన్న 'గేమ్ ఛేంజర్' పైనా అలాంటి అంచనాలే ఉన్నాయి. పాన్ ఇండియాలో చరణ్ మార్కెట్ ఈ సినిమాకి అత్యంత కీలకంగా మారింది. పొలిటికల్ థ్రిల్లర్ హిట్ టాక్ తెచ్చుకుంటే సౌత్ నుంచే భారీ వసూళ్లు సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. నార్త్ రీజియన్లో చరణ్ మార్కెట్ అసాధారణంగా ఉంది. అవన్నీబేస్ చేసుకుంటే ఈసినిమా 1000 కోట్లు సాధిస్తుందనే మేకర్స్ అంచనా వేస్తున్నారు. ఈసినిమా అక్టోబర్ లేదా డిసెంబర్ లో రిలీజ్ కానుంది. ఓటీటీ సౌండ్ ఎలా ఉందంటే.. ఇక యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తోన్న 'దేవర' గురించి చెప్పాల్సిన పనిలేదు. అభిమానులు కాలరెగరేసుకునేలా సినిమా ఉంటుందని తారక్ జనాల్లోకి ఎక్కించేసాడు. అతడి కామెంట్ తో అంచనాలుభారీగా ఏర్పడుతున్నాయి. కేవలం ఫస్ట్ లుక్..మోషన్ పోస్టర్ తోనే బోలెడంత బజ్ క్రియేట్ అయింది. వార్ -2 తో తారక్ బాలీవుడ్ లో లాంచ్ అవ్వడం ఈసినిమా బజ్ కి మరింత కీలకంగా మారింది. నార్త్ రీజియన్ లో తారక్ ఫ్యాన్ బేస్ అంతకంతకు పెరుగుతోంది. అలా 2024 లో ఈ నాలుగు సినిమాలు భారీ అంచనాలతో టార్గెట్ ఫిక్స్ చేసుకుని బాక్సాఫీస్ బరిలోకి దిగుతున్నాయి..

# హీరోయిన్లను కూతుళ్లుగా చూసుకునే దర్శకుడతను

మీ టూ ఉద్యమంలో భాగంగా బాలీవుడ్ నుంచి కాస్టింగ్ కౌచ్ గురించి ఎంతో మంది నటీమణులు స్పందించారు. బాలీవుడ్ లో కాస్టింగ్ కౌచ్ ఉందని గొంతెత్తిన హీరోయిన్లు చాలా మంది ఉన్నారు. కమిట్ మెంట్ లేనిదే బాలీవుడ్ లో అవకాశాలివ్వరూ కంగనా రనౌత్ ఓపెన్ గానే చెప్పింది. ఇంకా ఈ జాబితాలో విద్యాబాలన్..దీపికా పదుకొణే..ప్రియాంక చోప్రా...కత్రినా కైఫ్ లాంటి వారు అలాగే స్పందించారు. ఇండస్ట్రీలో తమకెదురైన అనుభవాల గురించిచెప్పే ప్రయత్నం చేసారు. పాయల్ ఘోష్ అప్పట్లో కొంత మంది దర్శకులు..హీరోలపై కూడా సంచలన ఆరోపణలు చేసింది. ఇప్పటికీ అప్పుడప్పుడు కాస్టింగ్ కౌచ్ గురించి ఏదో పోస్ట్ పెడుతూనే ఉంటుంది. ఇంకా అవకాశాల పేరుతో ఛాన్స్ ఎలా తీసుకుంటారు.. నమ్మించి మోసం చేస్తారు? వంటి అంశాలపై రోజు కథనాలు వైరల్ అవుతూనే ఉంటాయి. ఈ నేపథ్యంలో తాజాగా కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలాభన్సాలీ గురించి హీరోయిన్ అతిది రావ్ హైదరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'సంజయ్ సినిమాల్లో మహిళల్ని చూపించే విధానం ఎంతో హుందాగా ఉటుంది. వాళ్లు ఎంత ప్రేమ చూపిస్తారో? అంతే పగను తీర్చుకోగలరు అని ఆయన సినిమాల్లో హీరోయిన్లను చూపిస్తుంటారు. ఇలా కొద్ది మంది దర్శకులే మహిళలకు అంతటి ప్రాధాన్యత ఇస్తారు. మహిళలంటే ఆయనకు ఎంతో




గౌరవం. పద్మావత్ లో ఆయనతో కలిసి పనిచేసాను. ఆ అనుభవం ఎప్పటికీ మర్చిపోలేను. మళ్లీ ఆయనతో కలిసి పనిచేసే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను. హీరోయిన్లను ఆయన కుమార్తె సమానంగా చూస్తారు. ఇంట్లో ఆయనకు కూతురు ఉంటే ఎలా ట్రీట్ చేస్తారో? సెట్ లో హీరయిన్ ని అలాగే అంతే అభిమానంతో చూస్తారు. ఆయన ప్రేమ.. ఆప్యాయత అపారమైనది. ఆయనతో పనిచేస్తున్నప్పుడు మైదానంలో చిన్న పిల్లలు ఆడుకుంటున్నట్లే ఉంటుంది. అప్ డేట్ ట్విస్ట్ ఊహించలేదు అలాంటి దర్శకుడిని నేనింత వరకూ చూడలేదు' అని పేర్కొంది. ప్రస్తుతం సంజయ్ లీలా భన్సాలీ హీరామండి అనే వెబ్ సిరీస్ తెరకక్కిస్తోన్న సంగతి తెలిసిందే. మనీషా కోయిరాలా..అతిది రావ్ హైదరీ..సోనాక్షి సిన్హా.. రిచా చద్దా..సంజీదా షేక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్అయిన ప్రచార చిత్రాలతో మరో కళాత్మక సిరీస్ తీసినట్లు తెలుస్తుంది. ప్రచార చిత్రాల్లో హీరోయిన్లు అందర్నీ ఎంతో అందంగా చూపించారు. ఈ సిరీస్ పై భారీ అంచనాలే ఉన్నాయి. రిలీజ్ కోసం అభిమానులు అంతే ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సుక్కుకి ఈ పాట్లేంటో



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పుష్ప 1 ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. దేశ వ్యాప్తంగా ట్రెండ్ క్రియేట్ చేసిన ఈ మూవీ ఏకంగా 300 కోట్లు కలెక్ట్ చేసింది. ముఖ్యంగా హిందీ, ఓవర్సీస్ లో అయితే పుష్పకి ఎవ్వరూ ఊహించని స్థాయిలో కలెక్షన్స్ వచ్చాయి. దీంతో పుష్ప సీక్వెల్ మీద అంచనాలు పెరిగాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ చివరి దశకు వచ్చేసింది. పుష్ప ది రూల్ చిత్రాన్ని మరింత గ్రాండియర్ గా సుకుమార్ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. అందరి అంచనాలని అందుకునే స్థాయిలోనే మూవీ ఉంటుందనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా ఆగష్టు 15న రిలీజ్ కాబోతోంది. రెండేళ్ల నుంచి మూవీ షూటింగ్ జరుగుతోంది. సుకుమార్ అంటే పెర్ఫెక్షన్‌కి కేరాఫ్ అడ్రెస్ లాంటివారు. బెటర్ మెంట్ కోసం రిలీజ్ ముందు రోజు వరకు ప్రయత్నం చేస్తూనే ఉంటారు. తగ్గక పోవడానికి ఛాన్సెస్ ఇలా! పుష్ప 1 మూవీ రిలీజ్ సమయంలో కూడా అదే జరిగింది. సుకుమార్ తప్ప చిత్ర యూనిట్ అంతా ప్రమోషన్స్ పై ఫోకస్ చేస్తే అతను ఎడిటింగ్ రూమ్ లో రాత్ర పగలు అని తేడా లేకుండా కూర్చొని బెస్ట్ అవుట్ ఫుట్ తీసుకురావడానికి వర్క్ చేసేవారు. ఒక్క ప్రీరిలీజ్ ఈవెంట్ లో మాత్రమే సుకుమార్ పాల్గొన్నారు. రిలీజ్ ముందు రోజు రాత్ర వరకు ఎడిటింగ్ రూమ్ లో మార్పులు, చేర్పులు చేస్తూనే వచ్చారు. పుష్ప సక్సెస్ తో సుకుమార్ తాను పడిన కష్టాన్ని పూర్తిగా మరిచిపోయారు. ఇప్పుడు పుష్ప ది రూల్ విషయంలో కూడా సుకుమార్ అదే రీతిలో వర్క్ చేస్తున్నారంట. నిజానికి మే నెలలో షూటింగ్ పూర్తిచేసి మిగిలిన రెండు నెలలు పూర్తిగా ప్రమోషన్స్ మీద ఫోకస్ చేస్తారని అందరూ భావించారు. అయితే ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోన్న టాక్ బట్టి ఈ సినిమా షూటింగ్ జూన్ నెలాఖరుకి పూర్తయ్యే అవకాశం ఉందంట. అవుట్ ఫుట్ విషయంలో అస్సలు కాంప్రమైజ్ కానీ సుకుమార్ ప్రతి సీన్ వీలైనన్ని ఎక్కువ వేరియేషన్స్‌లో తీసుకుంటున్నారంట. అందుకే షూటింగ్ ఆలస్యం అవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే సుకుమార్ తో వర్క్ చేసే వారికి ఇది అలవాటైపోయిందని తెలుస్తోంది. ఈ సినిమా విషయంలో షూటింగ్ తర్వాత సుకుమార్ ప్రమోషన్స్ కి దూరమై ఎడిటింగ్ రూమ్ కి పరిమితం అయిపోయే అవకాశం ఉందనే ప్రచారం నడుస్తోంది. పుష్ప హిట్ తో వచ్చిన ఎక్స్‌పెక్టేషన్స్ అందుకోవాలంటే మరింత పెర్ఫెక్ట్‌గా వర్క్ చేయాలని సుకుమార్ భావిస్తున్నారంట. సినిమాలో పాయింట్ చేయడానికి ఆడియన్స్ కి ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని డిసైడ్ అయినట్లు సమాచారం.



# హరీశ్ నెక్స్‌ట్ లెవల్

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్స్ లో ఒకరైన హరీష్ శంకర్ తన 18 ఏళ్ల కెరీర్ లో తీసిన సినిమాలు ఏడు మాత్రమే అయినా కూడా ఆయన ఆడియన్స్ లో ఏర్పరచిన ఇంపాక్ట్ మాత్రం ఒక రేంజ్ లో ఉంటుంది. ముఖ్యంగా తాను ఎంచుకున్న హీరో మాస్ స్టామినాను ఆడియన్స్ విజిల్స్ వేసేలా చూపించడంలో ఆయనకు ఆయనే సాటి అనిపించేలా చేస్తారు. అయితే సినిమాల వేగం విషయంలో కాస్త ఆడియన్స్ నొచ్చుకునేలా చేస్తున్నా కొడితే హిట్టు పడాల్సిందే అన్న విధంగా హరీష్ శంకర్ సినిమాలు వస్తున్నాయి. గ్గక పోవడానికి ఛాన్సెస్ ఇలా! హరీష్ శంకర్ చివరి సినిమా 2019 లో వచ్చింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో గద్దలకొండ గణేష్ అంటూ కోలీవుడ్ సినిమా జిగర్తండా రీమేక్ తో హిట్ కొట్టాడు. ఆ తర్వాత పవర్ స్టార్ తో ఉస్తాద్ భగత్ సింగ్ ఛాన్స్ వచ్చినా అది ఇంకా సెట్స్ మీద ఉంది తప్ప పూర్తి కాలేదు. ఈ ఇయర్ పవన్ ఓజీ, వీరమల్లు సినిమాలు పూర్తి చేసే సరికి టైం సరిపోతుంది. అందుకే ఉస్తాద్ భగత్ సింగ్ నెక్స్ట్ ఇయర్ లోనే మళ్లీ షూటింగ్ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం హరీష్ శంకర్ మాస్ మహరాజ్ రవితేజతో మిస్టర్ బచ్చన్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా సగానికి పైగా షూటింగ్ పూర్తయింది. మిస్టర్ బచ్చన్ ఈ ఇయర్ సెకండ్ హాఫ్‌లో రిలీజ్ కానుంది. అయితే పవన్ సినిమా సెట్స్ మీదకు వెళ్లే లోగా మెగాస్టార్ చిరంజీవితో సినిమా చేసే ప్రపోజల్ లో ఉన్నాడు హరీష్ శంకర్. పీపుల్ మీడియా ఫ్యాకరీ ఈ సినిమా నిర్మిస్తుంది. చిరుతో సినిమా అనేది ప్రతి ఒక్క దర్శకుడి కల. ముఖ్యంగా మెగా వీరాభిమాని అయిన హరీష్ శంకర్ కి ఈ ఛాన్స్ చాలా గొప్పది. అందుకే చిరు తో సినిమా అలా ఇలా కాదు నెక్స్ట్ లెవెల్ లో ఉండేలా ప్లాన్ చేస్తున్నాడట హరీష్ శంకర్. మిస్టర్ బచ్చన్ పూర్తి అవ్వడమే ఆలస్యం చిరు సినిమా స్క్రిప్ట్ పనుల్లో బిజీ అవ్వాలని ఫిక్స్ అయ్యాడట. సినిమా లైన్ ఆల్రెడీ చిరుని ఇంప్రెస్ చేయగా దాన్ని బ్లాక్ బస్టర్ కొట్టే బౌండెడ్ స్క్రిప్ట్ గా సిద్ధం చేయాలని చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ తో గబ్బర్ సింగ్ చేసి పవర్ స్టార్ ఫ్యాన్స్ లో ఉత్సాహం నింపిన హరీష్ శంకర్ మెగా బాస్ తో ఎలాంటి సినిమా చేస్తాడా అని మెగా ఫ్యాన్స్ అంతా సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.

# గురూజీకి ఆరునెలలు టార్గెట్



గుంటూరు కారం తర్వాత త్రివిక్రం శ్రీనివాస్ నెక్స్ట సినిమా అల్లు అర్జున్ తోనే అని దాదాపు ఫిక్స్ అయినట్టే. పుష్ప 2 ఆగష్టులో రిలీజ్ అవ్వగానే పది ఇరవై రోజుల గ్యాప్ తోనే త్రివిక్రం సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నాడు అల్లు అర్జున్. గురూజీతో హ్యాట్రిక్ సినిమాలు హ్యాట్రిక్ హిట్లు చేసిన అనుభవం ఉంది కాబట్టి ఆయనతో మింగిల్ అవ్వడం అంత పెద్ద కష్టమైన పనేమి కాదు. అందుకే పుష్ప 2 రిలీజ్ టైం కల్లా బౌండెడ్ స్క్రిప్ట్ రెడీ అయితే పుష్ప 2 రిలీజ్ తర్వాత సెట్స్ మీదకు వెళ్లడమే అనేలా ఉన్నాడు అల్లు అర్జున్. త్రివిక్రం తో సినిమాను కేవలం 6 నెలల్లోనే రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారట. గురూజీ ఎంత భారీ సినిమా చేసినా షూటింగ్ టైం 6 నెలలు మించి ఉండదు. ఒకవేళ కావాలని గ్యాప్ తీసుకుంటే లేట్ అవుతుంది తప్ప త్రివిక్రం అనుకున్న టైం కు సినిమాను పూర్తి చేస్తాడు. గుంటూరు కారం సినిమా అనుకోని కారణాల వల్ల రెండేళ్లు తీయాల్సి వచ్చింది కానీ ఆ సినిమా ఏడాదిలోపే పూర్తి చేసి రిలీజ్ చేయాల్సింది. త్రివిక్రం సినిమాకు అల్లు అర్జున్ కేవలం 6 నెలలు టైం కేటాయిస్తాడని టాక్. అంటే సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో సినిమా మొదలైతే 2025 మార్చి కల్లా సినిమా తన పోర్షన్ పూర్తి చేసేలా చూస్తున్నాడట. అల్లు అర్జున్ పోర్షన్ పూర్తి చేసి సినిమా పోస్ట్ ప్రొడక్షన్ రిలీజ్ విషయంపై టైం తీసుకున్నా పర్లేదు అంటున్నాడట. త్రివిక్రం సినిమా అనుకున్న విధంగా 6 నెలల్లో పూర్తి చేసి ఆ తర్వాత నెక్స్ట సమ్మర్ నుంచి అట్లీ సినిమాకు డేట్స్ ఇవ్వాలని చూస్తున్నాడు అల్లు అర్జున్. అట్లీ తో పాటుగా సందీప్ రెడ్డి కూడా బన్నీ కోసం ఎదురుచూస్తున్నాడు. అతను కూడా ప్రభాస్ తో స్పిరిట్ చేసిన అనంతరం అల్లు అర్జున్ తో సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. సో త్రివిక్రం సినిమా తర్వాత అల్లు అర్జున్ ప్లానింగ్ భారీగానే ఉందని తెలుస్తుంది. త్రివిక్రం సినిమాను కూడా పాన్ ఇండియా అప్పీల్ ఉండేలానే చేస్తున్నారట. అయితే నేషనల్ లెవెల్ రిలీజ్ చేసినా త్రివిక్రం మార్క్ ఫ్యామిలీ ఎమోషనల్ ఎంటర్టైనర్ తోనే వీరు వస్తారని తెలుస్తుంది. గురూజీతో సినిమా అనగానే ఐకాన్ స్టార్ ఫ్యాన్స్ అంతా కూడా పుష్ప 2 తో కూడా అల్లు అర్జున్ సూపర్ హిట్ కొడుతున్నాడు అంతే అని హంగామా చేస్తున్నారు.

# థగ్ లైఫ్‌లో మీర్జాపూర్ స్టార్ల ఎంట్రీ




మణిరత్నం ఒక సినిమాని తెరకెక్కిస్తున్నారు అంటే దానిపై అన్ని పరిశ్రమల్లో చర్చ సాగుతుంది. అది కూడా విశ్వనటుడు కమల్ హాసన్‌తో ఆయన జత కలిసారంటే ఆ సెన్సేషన్ ఎలా ఉంటుందో ఊహించగలం. ఆ ఇద్దరూ ఇంతకుముందు నాయగన్ చిత్రానికి కలిసి పని చేసారు. అది అప్పట్లో ఒక సెన్సేషన్. ఇప్పుడు 'థగ్ లైఫ్' కోసం కలిసి పని చేస్తున్నారు. విలక్షణ నటుడు కమల్ హాసన్.. దర్శకుడు మణిరత్నం థగ్ లైఫ్‌ని భారీ పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కిస్తున్నారు. ప్రస్తు తం ఈ సినిమా చిత్రీకరణలో ఉంది. ఇందులో త్రిష కృూఎష్ణన్ కీలక పాత్రను పోషిస్తోంది. తాజా సమాచారం మేరకు.. న్యూ ఢిల్లీలో చిత్రీకరణ జరుగుతోంది. అక్కడ సెట్లో బాలీవుడ్ తారలు అలీ ఫజల్ పంకజ్ త్రిపాఠి తారాగణంలో చేరుతున్నారని గుసగుస వినిపిస్తోంది. ఈ ఇద్దరూ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ మీర్జాపూర్లో నటించారు. సిరీస్‌లో వారి నటనకు మంచి గుర్తింపు దక్కింది. అందుకే ఇప్పుడు మణి సర్ థగ్ లైఫ్లో చేరుతున్నారు అనగానే ఒకటే ఉత్కంఠ నెలకొంది. అలాగే నవాబ్ ఫేం శింబు కూడా థగ్ లైఫ్ లో జాయినవుతున్నారని కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని కమల్ హాసన్, మణిరత్నం, ఆర్. మహేంద్రన్, శివ అనంత్ అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి, గౌతం కార్తీక్, దుల్కర్ సల్మాన్, నాజర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాకి స్వరసంచలనం ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. నిజానికి ఓకే బంగారం ఫేం దుల్కర్ సల్మాన్‌కి మణిరత్నం ఈ క్రేజీ ప్రాజెక్టులో అవకాశం కల్పించారు. కానీ అతడు మిడిల్ డ్రాప్ అయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత థగ్ లైఫ్ కాస్టింగ్ మార్పుపై చాలా గుసగుసలు వినిపిస్తున్నాయి. మణిరత్నం దర్శకత్వంలో దుల్కర్ ఓకే బంగారం చిత్రంలో నటించినప్పటి నుంచి మళ్లీ కలిసి పని చేయాలనుకున్నా వీలు పడలేదు. జయం రవి ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని గుసగుసలు వినిపించాయి.

# బాలీవుడ్‌కి వెళ్ళాక సౌత్ ఛాన్స్‌లు కోల్పోయా


ఇలియానా డి క్రజ్ పరిచయం అవసరం లేదు. దేవదాసు, జల్సా, పోకిరి, కిక్, నన్బన్, రుస్తోమ్ సహా ఎన్నో విజయవంతమైన చిత్రాలలో నటించింది. గ్లామరస్ పాత్రలతో యూత్ హార్ట్ బీట్ అని నిరూపించుకుంది. అయితే ఈ భామ సౌత్ ని వదిలేసి అనూహ్యంగా బాలీవుడ్ కి వెళ్లిపోయింది. 2012లో అనురాగ్ బసు దర్శకత్వం వహించిన బర్ఫీతో బాలీవుడ్లోకి అడుగుపెట్టింది. అయితే మళ్లీ ప్రాంతీయ సినిమాలు చేయనని జనాలు భావించినందున చాలా సౌత్ సినిమా ఆఫర్లను కోల్పోయిందిట. తగ్గక పోవడానికి ఛాన్సెస్ ఇలా! బర్ఫీ ఇలియానాకు బ్లాక్ బస్టర్ ఆరంగేట్రం. ఇందులో రణబీర్ కపూర్, ప్రియాంక చోప్రా, ఇలియానా డిక్రూజ్ ప్రధాన పాత్రలు పోషించారు. పీరియాడికల్ రొమాంటిక్ కామెడీలో ఇలియానా నటనకు పేరొచ్చింది. ఈ సినిమా ఒక్క ఇండియా నుండే 120 కోట్ల నికర వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ గా నిలిచింది. ఇలియానా 58వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో ఉత్తమ డెబ్యూ నటిగా అవార్డ్ను కూడా గెలుచుకుంది. బర్ఫీలో తన నటనకు మంచి సమీక్షలు విస్తృతమైన ప్రశంసలను పొందింది. కానీ అదే సమయంలో దురదృష్టవశాత్తు అనేక సౌత్ సినిమా అవకాశాలను కోల్పోయింది. ఇటీవల జాతీయ మీడియా ఇంటర్వ్యూలో ఇలియానా మాట్లాడుతూ.."నిజానికి నేను దక్షిణాది నుంచి షిఫ్ట్ అవ్వాలని అనుకోలేదు. బర్ఫీని కథగా ప్రేమించడం వల్ల నేను హిందీ సినిమా చేసాను. ఇది అసాధారణమైన చిత్రం అని అనుకున్నాను. నేను అలాంటి సినిమా చేయడం లేదా అలాంటి అవకాశం మళ్లీ మళ్లీ నా వైపు రావడం నేను నిజంగా చూడలేదు. ఇలాంటి అవకాశం ఒక్కసారి మాత్రమే.. దానిని వదులుకోవడం తెలివితక్కువతనం నేను అనుకున్నాను" అని అన్నారు.



# హృతిక్‌తో టైగర్ సై...

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ముంబైలో ల్యాండ్ అయిన దగ్గర నుంచి 'వార్- 2' షూటింగ్ వేగంగా జరుగుతోంది. తారక్‌తో కాంబినేషన్ సీన్స్ అన్నింటిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలి అన్న ఉద్దేశంతో ఆయన్ ముఖర్జీ టీమ్ అందర్నీ పరుగులు పెట్టిస్తున్నారు. డే అండ్ నైట్ యూనిట్ షూటింగ్ పనుల్లోనే బిజీగా ఉంటుంది. తారక్-హృఎతిక్ పై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. తారక్ ఆన్ సెట్స్ రాక కోసం ఎంతో వెయిట్ చేసిన హృఎతిక్ ఇప్పుడు తారక్‌తో మంచి సమయాన్ని ఆస్వాదిస్తున్నాడు. తాజాగా సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. తగ్గక పోవడానికి ఛాన్సెస్ ఇలా! తారక్-హృఎతిక్ మధ్య ఓ పాట కూడా ప్లాన్ చేస్తున్నారుట. ఈ పాటకు వైభవి మర్చంట్ కొరియోగ్రఫీ చేస్తున్నారని సమాచారం. అదే నిజమైతే వైభవ్ కిది పెద్ద సవాల్ అనే చెప్పాలి. హృఎతిక్ ఎంత గొప్ప డాన్సర్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్‌లో నెంబర్ వన్ డాన్సర్‌గా హృతిక్ కి మంచి పేరుంది. ఎలాంటి పాటలకైనా తనదైన మార్క్ స్టెప్పులతో వన్నె తేగల గ్రేట్ డాన్సర్. శరీరాన్ని విల్లులా వంచి డాన్సు చేయగల దిట్ట. అలాంటి డాన్సర్ తో ఇప్పుడు తారక్ పోటీ పడాల్సిన సమయం వచ్చింది. మీర్జాపూర్ స్టార్ల ఎంట్రీ ఇక తారక్ డాన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ లో తారక్ గ్రేట్ డాన్సర్ గా ఎప్పుడో ప్రూవ్ చేసుకున్నాడు. తన డాన్స్ తో ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేయగలడు. అందులో తనకంటూ ఓ యూనిక్ స్టైల్ సైతం క్రియేట్ చేసుకున్నాడు. అలాంటి తారక్ ఇప్పుడు హృఎతిక్ తో పోటీ పడుతున్నాడు. నటుడిగా..డాన్సర్ గా హృఎతిక్ ఎంతో సీనియర్. తారక్ లాంటి డాన్సర్లని ఎంతో మందిని చూసాడు. మరి తారక్ డాన్స్ ఎక్స్ పీరియన్స్ ఎలా ఉంటుందన్నది తర్వాత తెలుస్తుంది. అయితే ఈ పాటని కొరియోగ్రఫీ చేయడం అంత వీజీ కాదు. వైభవ్ ఇద్దరి ఇమేజ్ని దృష్టి లోపెట్టుకుని కొరియోగ్రఫీ చేయాల్సి ఉంటుంది. అది ఎంతో బ్యాలెన్సింగ్ గానూ ఉండాలి. ఎన్నో పాటలకు కొరియోగ్రఫీ చేసిన అనుభవం వైభవ్ సొంతం. కొరియోగ్రఫీలో తనకంటూ ఓ స్టైల్ ని క్రియేట్ చేసుకున్నాడు. రీసెంట్ రిలీజ్ 'పఠాన్' లో కొన్ని సిగ్నేచర్ స్టెప్స్ వైభవ్ కొరియోగ్రఫీ చేసినవే. మరి 'వార్ -2' లో ఆ ఇద్దర్నీ ఎలా చూపిస్తాడు? అన్నది చూడాలి.


















రోటీ కపడా మకాన్

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

చిత్రాంగద సింఘ్



